# దొడ్ల హేమంత్ కుమార్
# టూర్స్ & ట్రావెల్స్





తీర్థయాత్రల నిర్వాహణ తపస్వి
**శ్రీదొడ్ల రామారావు**
ఫౌండర్ & అడ్వైజర్, టూర్స్ & ట్రావెల్స్

కైలాసగిరి దక్షిణ ముఖము (అష్టపదినుండి)

**11 రోజులు మరియు 14 రోజులు**

# కైలాస్-మానస సరోవర యాత్ర

**విజయవాడ / హైదరాబాద్ నుండి**

**మే, జూన్, జూలై, ఆగస్టు మరియు సెప్టెంబర్ నెలల్లో బయలుదేరును**


Shop No. NB.39, కాళేశ్వరరావుమార్కెట్, విజయవాడ-520 001
ఫోన్స్ : (ఆఫీస్) 0866 - 2422727, (ఇల్లు) 2562555
సెల్: 94945 31001, 94400 30939, 94944 78234
www.dodlastoursandtravels.com
email: dodlahemanth@gamil.com, hemanth_dodla@yahoo.com




# కైలాస్-మానస సరోవర యాత్ర

కైలాస్ పర్వతము, మానస సరోవరములు పరమశివుని నిలయాలు. కైలాస పర్వతం మీద పరమశివుడు పరివేష్టించి, ధ్యాననిమగ్నుడై అలరారుతూవుంటాడని పురాణాలు ప్రవచిస్తున్నాయి. జంబూ ద్వీపంలో కైలాస్, మానస సరోవర్‌లు పరమ పవిత్ర క్షేత్రాలుగా భాసిస్తున్నాయి. అంతేకాకుండా ఆది మానవుడే ప్రపంచంలో తొలిసారిగా జంబూ ద్వీపంలోనే జన్మించినట్లు పురాణాలు వర్ణించాయి. బ్రహ్మ మనస్సంకల్పముతో సృష్టించిన మానస సరోవరమును దేవతల సరస్సుగా భావించి, దర్శించి, భక్తులు తరిస్తారు. కైలాస్ పర్వతము, మానస సరోవరములు చైనా పడమటి ప్రాంతమున చైనా ఆధీనంలో గల టిబెట్టులో నెలకొని వున్నాయి. టిబెట్టులో జూన్ నుండి సెప్టెంబరు వరకు వాతావరణం కొంత వరకు పొడిగా వుంటూ మంచు కరిగి నులివెచ్చగా ప్రయాణానికి అనువుగా వుంటుంది. సముద్ర మట్టానికి 5000 మీటర్ల ఎత్తులో ప్రపంచానికే నడికప్పుగా భాసించే టిబెట్టు పీఠభూమి అతిశీతల వాతావరణంతో నెలకొని వుంటుంది. ఇచ్చట ప్రకృతి దృశ్యములు వర్ణణాతీతం. మానస సరోవరంలో స్నానం శరీరానికే కాకుండా, జీవాత్మను కూడా పరిశుద్ధం చేయగల పవిత్ర కాసారం. మౌంట్ కైలాస్ సముద్ర మట్టానికి 22028 అడుగుల (6720 మీటర్లు) ఎత్తున, నల్లని రాతితో ధగద్ధాయమానంగా ప్రకాశిస్తూ వుంటుంది.

హిందూ, బౌద్ధ, జైన, సిక్కు మతస్తులకు ఆరాధ్య ప్రదేశాలుగా భాసిల్లుచున్న కైలాస్, మానస సరోవర్ సందర్శనకు ప్రపంచంలోని వివిధ దేశాలనుండి యాత్రికులువచ్చి, ఇచ్చటి మనోహర ప్రకృతి దృశ్యము లను వీక్షించి, పరవశించి పోతారు. పిపీలకాది బ్రహ్మపర్యంతం నందు గల సర్వాంతర్యామియైన భగవంతునికి రుచి,వాసన,రూపములు లేవని వేదాంతులఉవాచ. కైలాస్, మానస సరోవర్‌ల యాత్ర మానవ జన్మకే ఒక అద్వితీయమైన అనుభూతి.

పార్వతీ పరమేశ్వరులు నిత్యం నివసించే, కైలాస్ పర్వతాన్నే దేవాలయంగా భావించి, ఆరాధించి, భక్తులు పర్వతం చుట్టూ ప్రదక్షిణలు చేస్తారు. బ్రహ్మ మనస్సంకల్పంతో సృష్టించిన మానస సరోవరంలో బ్రహ్మదేవుని అనుగ్రహంతో దేవతలు యజ్ఞయాగాదులు నిర్వహించారని, ఆ సమయంలో హంసలు సరస్సులో ఈదులాడుతూ వుంటాయని పురాణాల్లో చెప్పబడింది.

మహాభక్తుడు, నవవ్యాకరణ పండితుడు, దశకంఠుడు అయిన రావణ బ్రహ్మ తన మాతృమూర్తి కోర్కెతీర్చుటకై, పరమశివునిగూర్చి ఘోరమైన తపమాచరించి, పరమేశ్వరుని కృపకు పాత్రుడై,ఆత్మ లింగమును పొందిన ప్రదేశమే కైలాసగిరిగా ప్రాచుర్యం గలదు.

అద్వైత మత ప్రతిష్ఠాపనాచార్యులు, జగద్గురువులు ఐన ఆదిశంకరాచార్యులు కైలాసాన్ని సందర్శించినప్పుడు మహాదేవుడు సాక్షాత్కరించి, నాలుగు శివలింగములను అనుగ్రహించగా వాటిని గైకొని, యావత్ భారత ప్రజలు ఆరాధించుటకు అనువుగా తూర్పున పూరీక్షేత్రం, పశ్చిమాన ద్వారకాక్షేత్రం, ఉత్తరాన బదరికాఆశ్రమం, దక్షిణాన శృంగేరి యందు ప్రతిష్ఠించి నారు. అంతేగాకుండా, యావత్ భారత ప్రజలను ఏకతాటిపై నడిపించుటకు వీలుగా, దేశ వ్యాప్తంగా ద్వాదశ జ్యోతిర్లింగములు, అష్టాదశ శక్తి పీఠములు,సప్తమోక్షపురులను కనుగొని, పునఃప్రతిష్ఠ చేసి జాతికి మార్గ నిర్దేశం చేశారు.

కైలాస్, మానస సరోవర్ యాత్ర ఎంతో శ్రమతోనూ, మరెంతో వ్యయంతోనూ కూడు కొనివుంది. ఈ యాత్ర సందర్శన ఎన్నో జన్మల పుణ్యఫలంగా భాసిస్తున్నది. తీర్థయాత్రల సందర్శన వలన జాతి సమగ్రతా సమైక్యతలకు, విశ్వశాంతికి ప్రత్యక్షంగా ఉపకరిస్తుదనే విశ్వాసంతో, మేము గత 58 సం॥నుండి తీర్థయాత్రలనిర్వహణా తపస్వి దొడ్ల రామారావుగారి పర్యవేక్షణలో ... హిమ పర్వత శ్రేణులయందు గల బదరీనాథ్, కేదార్‌నాథ్, గంగోత్రి, యమునోత్రి, అమర్‌నాథ్, కాశ్మీర్, నేపాల్, ముక్తినాథ్ తదితర యాత్రలునిర్వహిస్తున్నాము మరియు సంపూర్ణ ఉత్తర, దక్షిణ, పశ్చిమ యాత్రలలో అశేషంగా పాల్గొని సంతృప్తికరంగా యాత్రలు సేవించిన, యాత్రికులలో ఎక్కువ మంది యాత్రా బంధువులు కైలాస్, మానస సరోవర్ యాత్రను ఏర్పాటు చేయమని పదే పదే ప్రోత్సహిస్తున్నందున కైలాస్-మానస సరోవర్ యాత్రను గత 20 సం॥లనుండి ఏర్పాటు చేస్తున్నామని తెలుపుటకు సంతసిస్తున్నాం.

మే, జూన్, జూలై, అగస్టు, సెప్టెంబరు నెలల్లో కైలాస్, మానస సరోవర్ యాత్రకు వాతావరణం సానుకూలంగా వుంటుంది. కనుక ఈ యాత్రను ఏర్పాటు చేశాము. దశాబ్దముల తరబడి, మాతో సన్నిహిత సంబంధాలు కలిగి, కైలాస్ - మానస సరోవర్ యాత్రల నిర్వహణలో ఎంతో అనుభవముతో బాధ్యతగా వ్యవహరిస్తున్న నేపాల్ ట్రావెల్ సంస్థ ద్వారా నిర్వహించే, మా పైన తమకు గల విశ్వాసాన్ని ధృడపరచుకుంటున్నారని మనవి చేస్తున్నాము.

# 3 రోజుల ముక్తినాథ్ యాత్ర


**ఖాట్మాండు నుండి మనోకామన మీదుగా ఫోక్రా ... ఫోక్రా నుండి జమ్‌సమ్ వరకు విమానము ...**

**తిరిగి జమ్‌సమ్ నుండి ఫోక్రా మీదుగా ఖాట్మాండుకు విమానములో**

**అదనపు ఛార్జీలతో మానస సరోవర యాత్రీకులు కోరినచో ఏర్పాటు చేయబడును.**


మనోకామనాదేవి మందిరం


ముక్తినాథ్ దేవాలయం



# పవిత్ర మానససరోవరం

4568 మీటర్ల ఎత్తు స్వచ్ఛమైన జలంతో నిండి, ప్రపంచంలోనే అతి పెద్దదైన మానససరోవరం నేత్ర పర్వంగా వుంటుంది. సరస్సులో చేపలు తదితర జలచరములతో పాటు హంసలు నడయాడుతూ ఉండేవట. పవిత్ర మానస సరోవరం చుట్టూ కైలాస్ పర్వత, గుర్లా మాంధాత పర్వత రాజము, మానస సరోవరానికి అనుబంధంగా నెలకొనివున్న రాక్షసతల్ సరస్సు వుంటాయి. సరోవర పరిసరప్రాంతాలు అంతా బంగారం, వజ్రాలు నిక్షిప్తమైన గనులతో అలరారుతూ ఉన్నాయని అంటారు.

## 14 రోజుల కైలాస్-మానస సరోవర బస్సుయాత్ర

**1వ రోజు :** విజయవాడ / హైదరాబాదు నుండి ఢిల్లీ మీదుగా ఖాట్మాండు చేరుట. నైట్‌హాల్ట్.

**2వ రోజు :** నేపాల్ రాజధాని ఖాట్మాండులోని పంచముఖేశ్వర పశుపతినాథ్, గుహేశ్వరి శక్తిపీఠం, బుధానీలకంఠ్ (జలనారాయణ్) మొదలగు మందిరము దర్శించుట. మధ్యాహం భోజనానంతరం కైలాస్ యాత్రకు కావలసిన వస్తుసామాగ్రిని కొనుగోలు చేయుట. నైట్‌హాల్ట్.

**3వ రోజు :** ఖాట్మాండు నుండి షెప్రబేషి బయల్దేరుట. (145 కి.మీ.) 6 గంటల ప్రయాణం. షెప్రబేషి నైట్‌హాల్ట్.

**4వ రోజు :** షెప్రబేషి నుండి బయల్దేరి కెరుంగ్ చేరుట. (105 కి.మీ.) 2 గంటల ప్రయాణం. 3,950 మీ. ఎత్తుకు చేరుట. కెరుంగ్ నైట్‌హాల్ట్.

**5వ రోజు :** స్థానిక వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా శరీరమును అలవాటు చేయుటకొరకు కెరుంగ్‌లో విశ్రాంతి.

**6వ రోజు :** కెరుంగ్ నుండి బయల్దేరి డోంగ్‌పా చేరుట. (375 కి.మీ.) 6 గంటల ప్రయాణం. 4,450 మీటర్లు ఎత్తుకు చేరుట. విశ్రాంతి.

**7వ రోజు :** డోంగ్‌పా నుండి మానస సరోవరమునకు ప్రయాణం. ఈ ప్రయాణంలో తొలిసారిగా కైలాస్ శిఖరం దర్శనమిస్తుంది. రాత్రికి మానస సరోవర ప్రాంతంలోని 'చూ-గుంబా' వద్ద విశ్రాంతి.



**8వ రోజు : డార్చెన్:-** ఉదయం పవిత్ర మానస సరోవరంలో స్నానములు సంకల్పములు, పూజలు నిర్వహించుట గొప్ప అనుభూతి, మానవ జీవితంలో ఎక్కడ లభించని పుణ్యస్థలం యిది. ఇక్కడ నుండి కైలాస్ పర్వత పాదభూమి వద్దకు చేరుట. కైలాస పర్వత ప్రదక్షణకు సమాయత్తం. నైట్‌హోల్ట్ డార్చెన్.

**9వ రోజు : డెహరాపక్:-** 5000 మీటర్ల ఎత్తు జీవితంలో మరుపురాని ప్రయాణం కైలస పర్వత దృశ్యాలు -ఆకాశన్నంటే తెల్లని మంచుతో కప్పబడిన శిఖరములు-ఎగసి పడే జలపాత దృశ్యములు-నీలి ఆకాశం-అంతటా పరమశివుని అదృశ్యశక్తి గొప్ప అనుభూతిని కలిగించే పర్వత శిఖరములు-ప్రతిక్షణానికి-కైలాస్‌పర్వతం భిన్నమైన కళాకాంతుల్ని సంతరించుకుంటూ - సప్తవర్ణములతో కన్నుల పండుగగా దర్శనమిస్తుంది. 15 కిలో మీటర్ల ప్రయాణం అద్భుత అనుభూతిని కలిగిస్తుంది. నైట్‌హోల్ట్ డెహరాపక్.

**10వ రోజు : జుతుల్‌పక్:-** కైలాస యాత్రలోనే ప్రయాసతో కూడిన డోల్మాలా కనుమ దాటుట. 18,600 అ॥ ఎత్తు-రెండు లోయలు మధ్య డోల్మాలా కనుమ జీవితంలో అద్భుతమైన అనుభూతిని కలిగిస్తుంది. యమస్తల్ దాటి, శివస్థల్ చేరుటతో కనుమ ప్రయాణం ముగుస్తుంది. కనుమ ఎత్తు పై భాగము దివ్యమైన అనుభూతి కలిగి ధ్యానస్థితి దానంతటదే కలిగి ఉదాత్త స్థితికి చేరుస్తుంది. పార్వతిస్థల్ మరియు గౌరికుండ్ దారిలో పయనిస్తూ, అద్భుతమైన ధార్మిక భావనకు చేరుతాయి. మధ్యాహ్నం తర్వాత, అద్భుతమైన దివ్యానుభూతితో కూడిన జుతుల్ పక్ గుహ-అలౌకికమైన అనుభూతిని కలిగిస్తుంది. కైలాస్ శిఖర ప్రాంగణం-దివ్యానుభూతులతో జీవితం ధన్యమైన అనుభూతి కలుగుతుంది. నైట్‌హోల్ట్ జుతుల్‌పుక్.

**11వ రోజు : జుతుల్‌పుక్** నుండి డార్చేన్‌కు సుమారు మూడు గంటల ప్రయాణం. కైలాస శిఖర ప్రదక్షణం పరిసమాప్తి చేసుకొని తిరిగి మానస సరోవరము మీదుగా డోంగ్‌పా చేరుట. నైట్‌హోల్ట్.

**12వ రోజు : డోంగ్‌పా** నుండి కెరూంగ్ ప్రయాణం. నైట్‌హోల్ట్ కెరూంగ్.

**13వ రోజు : కెరూంగ్** నుండి ఖాట్మాండుకు ప్రయాణం. ఖాట్మాండు నైట్‌హోల్ట్.

**14వ రోజు : ఖట్మాండు** నుండి ఢిల్లీ మీదుగా హైదరాబాదు / విజయవాడ చేరుట. యాత్ర సమాప్తం.

**విజయవాడ / హైదరాబాద్ నుండి ఢిల్లీ మీదుగా ఖాట్మాండుకు పోనురాను విమానము.**

**ఖాట్మాండు నుండి మానస సరోవరంకు పోనురాను బస్సు ప్రయాణం.**

**భోజన వసతి సౌకర్యాలతో సహా టిక్కెట్టు 1కి. 1,64,997/-లు.**

**అడ్వాన్సు రూ.50,000/-లు చెల్లించవలెను.**



# 11 రో॥ కైలాస్-మానస సరోవర యాత్ర





**1వ రోజు** విజయవాడ / హైద్రాబాదు నుండి విమానములో బయలుదేరి ఢిల్లీ మీదుగా ఖాట్మాండు చేరుట. సాయంత్రం పంచముఖేశ్వర పశుపతినాథ్ దర్శనం. నైట్ హాల్ట్.

**2వ రోజు** ఉదయం ఖాట్మాండు సైట్‌సీయింగ్. భోజనానంతరం ఖాట్మాండు నుండి విమానములో నేపాల్ గంజ్ బయల్దేరుట. నైట్‌హాల్టు నేపాల్‌గంజ్.

**3వ రోజు** నేపాల్ గంజ్ నుండి సిమీకోట్‌కు విమానంలో బయల్దేరుట. సిమీకోట్ నుండి హిల్సాకు హెలికాప్టర్‌లో ప్రయాణం. హిల్సానుండి గంటసేపు బస్సులో ప్రయాణించి పురాంగ్ చేరుట. నైట్‌హాల్టు (హిల్సా / పురాంగ్).

**4వ రోజు** స్థానిక వాతావరణ పరిస్థితులకు అలవాటు పడుట. నైట్ హాల్ట్ పురాంగ్.

**5వ రోజు** పురాంగ్ నుండి కారులో 3 గంటల ప్రయాణానంతరం మానస సరోవర్ చేరుట. మానస సరోవర స్నానం, బస్సులో మానస సరోవర పరిక్రమణ చేయుట. నైట్‌హాల్ట్ మానస సరోవరం.

**6వ రోజు** పవిత్ర మానస సరోవర స్నానం, హోమాలు, పూజాదికాలు నిర్వహించుట. నైట్‌హాల్ట్ దార్చేన్.

**7వ రోజు** కైలాస్ పరిక్రమణకు సమాయత్తం. దార్చేన్ నుండి బయలుదేరి సాయంత్రం డెహరాపక్‌కు చేరుట. 5000 కి.మీ. ఎత్తైన మంచుతో కప్పబడిన పర్వత శిఖర పరిక్రమణ గొప్ప అనుభూతులను, కన్నుల పండుగను కలిగిస్తుంది. నైట్ హాల్టు డెహరాపక్.

**8వ రోజు** డెహరాపక్ నుండి ఉదయం బయలుదేరి కైలాస యాత్రలోనే ప్రయాసతో కూడిన డోల్మాలా కనుమ దాటుట. యమస్థల్, పార్వతిస్థల్, గౌరీకుండ్ దారిలో పయనిస్తూ... అద్భుతమైన ధార్మిక భావనకు లోనవుతాము. సాయంత్రానికి జుతుల్‌పక్ చేరుట. నైట్ హాల్ట్ జుతుల్‌పక్.

**9వ రోజు** జుతుల్‌పక్ నుండి బయల్దేరి కైలాస పరిక్రమణ ముగించుకొని రాత్రికి పురాంగ్ లేదా హిల్సా చేరుట. నైట్ హాల్టు.

**10వ రోజు** ఉదయం హిల్సా నుండి హెలికాప్టర్‌లో సిమీకోట్ చేరుట. సిమీకోట్ నుండి విమానములో నేపాల్‌గంజ్ / ఖాట్మాండు చేరుట. నైట్‌హాల్టు.

**11వ రోజు** నేపాల్‌గంజ్/ఖాట్మాండు నుండి ఢిల్లీ మీదుగా విమానంలో హైదరాబాద్/విజయవాడ చేరుట.

విజయవాడ / హైదరాబాద్ నుండి ఢిల్లీ మీదుగా ఖాట్మాండుకు విమానము,
ఖాట్మాండు నుండి నేపాల్‌గంజ్ విమానము, నేపాల్ గంజ్ నుండి సిమీకోట్ విమానము,
సిమీకోట్ నుండి హిల్సా హెలికాప్టర్, హిల్సా నుండి మానస సరోవరంకు 3 గంటల బస్సు ప్రయాణం.
పై విధంగానే తిరుగుప్రయాణము కూడా ఉంటుంది.

టిక్కెట్టు 1 కి. రూ.1,99,998/-లు. అడ్వాన్సు రూ.50,000/-లు చెల్లించవలెను.






## సదుపాయములు గమనికలు ...

ఇద్దరు షేర్ చేసుకొనే వసతి ఖాట్మండులో (3 రాత్రులు), గెస్ట్‌హౌసెస్, టిబెట్‌లో మడ్ హౌసెస్, 14 రోజుల మానససరోవర యాత్రకు ... విజయవాడ / హైదరాబాద్ నుండి ఖాట్మాండుకు ఢిల్లీ మీదుగా విమానము. ఖాట్మండ్ నుండి మానస సరోవరం, కైలాస శిఖర దర్శనం చేసుకొని తిరిగి ఖాట్మాండ్ వరకు బస్సు ప్రయాణముతో ... ఉదయం అల్పాహారము, మధ్యాహ్నం మరియు రాత్రులలో భోజన సౌకర్యముతో

11 రోజుల విమానాలు, హెలికాప్టర్ యాత్రలో ... ఖాట్మాండు, నేపాల్‌గంజ్, పురాంగ్, దార్చేన్‌లలో స్టార్‌హోటల్స్‌నందు విశ్రాంతి సౌకర్యము. మిగిలిన ప్రదేశాలలో గెస్ట్‌హౌస్‌లు/ మడ్‌హౌస్‌లు. ఉదయం అల్పాహారము, మధ్యాహ్నం మరియు రాత్రులలో భోజన సౌకర్యముతో

## యాత్రికులు తెచ్చుకోవలసిన సామాగ్రి ...

ఉలెన్ స్వెట్టర్, హ్యాండ్ గ్లవ్స్, ఉన్ని సాక్స్, మంకీ క్యాప్, ఇన్నర్ వేర్, వేడినీళ్ళ ఫ్లాస్కు సన్ గ్లాసెస్, రెయిన్ కోటు, టార్చిలైట్ (అదనపు బ్యాటరీలతో సహా) ట్రెక్కింగ్ షూస్, స్లిప్పర్లు, టిష్యూపేపర్, కెమేరా (అదనపు బ్యాటరీలతో), పవర్‌బ్యాంక్, ఇంటర్నేషనల్ రోమింగ్ సిమ్, సన్ స్క్రీన్ లోషన్, హ్యాండ్‌స్టిక్, రోజువారి వాడుకొనే మందులు. డ్రైఫ్రూట్స్, గ్లూకోజ్, ఓ.ఆర్.ఎస్./ ఎలక్ట్రాల్ పౌడర్, డయామెక్స్ టాబ్లెట్స్, ముద్దకర్పూరము ... ఇంకనూ మీకు కావలసినవి మీతో తెచ్చుకొనవలయును.


జాగ్రత్తలు : 1) మానస సరోవర, కైలాష్ యాత్రకు కనీసం 9నెలల కాలం పాస్‌పోర్టు అమలులో ఉన్న వారు మాత్రమే అర్హులు 2) యాత్రీకులు - ఎక్కువ బ్లడ్‌ప్రెషర్ కలిగి, కంట్రోల్‌లో లేనివారు, ఆస్థమా కంట్రోల్‌లో లేనివారు అనర్హులు. అడ్వాన్సు పోను మిగిలిన సొమ్మును ప్రయాణం తేదీకి 30 రోజుల ముందుగానే పూర్తిగా చెల్లించాలి. 3) యాత్రకు బయల్దేరువారు ట్రావెల్ ఇన్సూరెన్స్ చేయించుకొనగలరు.

## రద్దు వివరాలు ...

ఒకవేళ యాత్ర నుండి ప్రారంభపు తేదీకి 45 రోజులు ముందుగా రద్దు చేసుకోవాలనుకుంటే నాన్ రిఫండ్‌బుల్ అమౌంట్ రూ. 10% మినహాయించబడుతుంది, నెల ముందైతే 25%, 20 రోజుల ముందైతే 50% 10 రోజుల ముందు తెలియపర్చినవారికి ఎటువంటి సొమ్ము వాపస్సు చేయబడదు.

## యాత్రికులు చెల్లించవలసిన అదనపు ఛార్జీలు ...

పరిక్రమణలో గుఱ్ఱము, పోర్టర్‌చార్జీలు, ఖాట్మండులో చేసే అదనపు విడిది, షేర్ప సిబ్బందికి ఇచ్చే టిప్పలు, యాత్రా దినములు పెరిగిన యెడల అయ్యే భోజన వసతి సౌకర్యాలకు, అదనపు హోటల్ బిల్లులు, ఊహించని సంఘటనలకు అయ్యే అదనపు ఖర్చులు మొ॥




7 రోజులు ఖాట్మండు, పశుపతినాథ్, ఫోక్రా, మన్‌కామనాదేవి, మొ॥ వాటితో...

# నేపాల్-ముక్తినాథ్ యాత్ర



**టిక్కెట్టు 1కి. రూ.59,994/-లు**



విజయవాడ / హైదరాబాద్ నుండి ఢిల్లీ మీదుగా ...

ఖాట్మాండు వరకు పోనురాను విమానం, ఫోక్రా నుండి జమ్‌సమ్‌కు పోనురాను విమానం,
3 స్టార్ హోటల్స్ నందు బస, అల్పాహారము మరియు భోజనసదుపాయాలతో ...

